విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు : 5 వెల : 2.00


# హిందీ రాదు సార్..

## తెలుగులో మాట్లాడతా మోడీనే నేరుగా చెప్పేసింది



ఆసక్తికర పరిణామాలకు వేదిగా నిలిచింది ముద్రా యోజన పదో వార్షికోత్సవ సమావేశం. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కావటమే కాదు.. పలువురు చెప్పిన విజయగాథల్ని వినటమే కాదు.ఆసక్తికర వ్యాఖ్యలు చేయటం తెలిసిందే. ఈ సమావేశానికి హాజరు అయ్యేందుకు ఒక మహిళను హెలికాప్టర్ పంపి మరీ ఢిల్లీకి తీసుకురావటం.. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సక్సెస్ స్టోరీ చెప్పినప్పుడు.. ఎంత సంపాదించావని ప్రధాని మోడీ అడగటమే కాదు.. ఇన్ కం ట్యాక్స్ అధికారులు సోదాలకు రారులే అంటూ సరదా వ్యాఖ్యలు చేయటం తెలిసిందే.ఇదే సమావేశంలో తన అనుభవాన్ని షేర్ చేసుకోవటానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఒక మహిళకు అవకాశం లభించింది. అయితే.. ఆమెకు హిందీ రాదు. తెలుగులో తప్పించి మరో భాషలో మాట్లాడలేని పరిస్థితి. ఇదే విషయాన్ని ఆమె ప్రధాని మోడీతో సూటిగా చెప్పేయటం గమనార్హం. 'సార్.. నాకు హిందీ రాదు. తెలుగులో మాట్లాడతా' అని కోరగా.. అందుకు ప్రధాని సానుకూలంగా స్పందించారు. దీంతో ఆమె తన నేపథ్యాన్ని చెప్పుకొచ్చారు.తనకు 2009లో పెళ్లైందని.. 2019 వరకు ఇల్లాలిగానే ఇంటికే పరిమితమైనట్లు ఆమె చెప్పారు. ఆ తర్వాత కెనరా బ్యాంక్ రీజినల్ సెంటర్ ఫర్ ట్రైనింగ్ సెంటర్ లో జనపనార బ్యాగుల తయారీపై శిక్షణ తీసుకున్నట్లు చెప్పారు.మొత్తం 13 రోజుల ట్రైనింగ్ తర్వాత కెనరా బ్యాంక్ వారు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ. 2 లక్షలు ముద్రా లోన్ కింద ఇచ్చారన్నారు. దీంతో 2019 నవంబరులో తాను వ్యాపారాన్ని ప్రారంభించినట్లుగా చెప్పిన ఆమె.. "చెల్లింపులు సకాలంలో ఉండటంతో బ్యాంక్ వారు 2022లో రూ. 9.5 లక్షల రుణాన్ని ఇచ్చారు. ఇప్పుడు నా దగ్గర 15 మంది పని చేస్తున్నారు. అందరూ ఇంట్లో ఉండే మహిళలే. ఒకప్పుడు నేను ఎక్కడైతే ట్రైనింగ్ తీసుకున్నానో.. ఇప్పుడు అక్కడే నాలాంటి మహిళలకు బోధిస్తున్నా" అంటూ చెప్పారు.ఆమె సక్సెస్ స్టోరీకి ప్రధాని అభినందించారు.

## హనుమాన్ స్వాములతో కేటీఆర్ భోజనం



రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు మాజీ మంత్రి కేటీఆర్. ఈ సందర్భంగా సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షా స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హనుమాన్ దీక్షా స్వాములను ఆప్యాయంగా పలకరించిన కేటీఆర్%ా% వారితో కలిసి భోజనం చేశారు. కేటీఆర్ వెంట సిరిసిల్ల జిల్లా నాయకులు ఉన్నారు. సాయంత్రం కోనరావుపేట మండలం మల్కపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు.

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్

# సర్కార్ కీలక ప్రకటన



తెలంగాణ రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి గోద్రెజ్ క్యాపిటల్‌తో ప్రభుత్వ ఒప్పందం కీలక మలుపుగా మారనుంది. ఎంఎస్ఎంఈల కోసం రూపొందించిన ఈ భాగస్వామ్యం వేల మందికి ఆర్థికంగా పునాదులు వేసే అవకాశముంది.స్పెషలైజ్డ్ రుణ స్కీమ్‌లు, డిజిటల్ ఫైనాన్స్ పరిష్కారాలతో కొత్త కొత్త వ్యాపారాలకు ఊతమివ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా చిన్న వ్యాపారులకు రుణాల యాక్సెస్ పెరగడం ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు పెరగబోతున్నాయి. మొదటిసారిగా వ్యాపారంలోకి అడుగుపెట్టే వారికి ఈ భాగస్వామ్యం పెద్ద వనరుగా మారనుంది. ప్రత్యేకించి మహిళా పారిశ్రామికవేత్తలకు ఇది మంచి అవకాశం.తెలంగాణ ఎం ఎస్ ఎం ఈ పాలసీ 2024లో ప్రాముఖ్యంగా చెప్పిన క్రెడిట్ యాక్సెస్, డిజిటల్ అడాప్షన్, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై గోద్రెజ్ క్యాపిటల్ పాత్ర కీలకంగా మారనుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, వేగవంతమైన లోన్ ప్రాసెసింగ్‌తో గోద్రెజ్ ఆర్థిక రంగంలో కొత్త తరహా వేగం తీసుకురానుంది. హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి వంటి నగరాలతో పాటు పట్టణాలకే పరిమితమయ్యే ఈ భాగస్వామ్యం కాదు. జిల్లా స్థాయిలోని వ్యాపారులకు కూడా గోద్రెజ్ క్యాపిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది గ్రామీణ అభివృద్ధికి బలమైన ఆధారంగా మారే ఛాన్స్ ఉంది.

# సిద్ధిపేటలో బర్డ్‌ఫ్లూ కలకలం



సిద్ధిపేట జిల్లా తొగుట మండలం కాన్గల్‌లోని పౌల్ట్రీ లేయర్ ఫామ్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం రేగింది. కొన్నాళ్లుగా కోళ్లు మృత్యువాత పడుతుండటంపై ఫామ్‌హౌస్ నిర్వాహకులు ఈనెల 3న హైదరబాద్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆ శాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు సిద్ధిపేట జిల్లా అధికారులు ఈనెల 4న శాంపిల్స్ సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న ల్యాబ్‌కు పంపారు. మంగళవారం వచ్చిన రిపోర్టులో బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని తేలడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.దాదాపు 20 బృందాలను ఏర్పాటు చేసిన అధికారులు, బుధవారం నుంచి లేయర్ ఫామ్‌లోని షెడ్లలో ఉన్న 1.45 లక్షల కోళ్లను చంపి పూడ్చిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియ వారం పాటు జరగనున్నట్లు తెలిసింది. పౌల్ట్రీఫామ్ నిర్వాహకులకు భువనగిరిలోనూ పౌల్ట్రీఫామ్ ఉండటం.. అక్కడ మూడు కోళ్లు చనిపోవడంతో అక్కడి కోళ్లకూ బర్డ్‌ఫ్లూ సోకి ఉంటుందా? అని అధికారులు ఆరా తీస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నిర్మల్ మెప్మాలో రూ.2 కోట్ల స్కామ్




నిర్మల్ మున్సిపల్ పరిధిలోని మెప్మా లో రూ. కోట్లలో స్కామ్ జరిగినట్టు పోలీసుల ఎంక్వైరీలో వెల్లడైంది.కొంతకాలంగా మెప్మాకు చెందిన ఆర్పీలు మహిళా పొదుపు సంఘాల పేరిట రూ. 2 కోట్లకుపైగా రుణాలు తీసుకుని పక్కదారి పట్టించినట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా విచారణ చేసే బాధ్యతలను ముధోల్ ఎస్ఐ సంజీవ్ కు అప్పగించారు. దీంతో మంగళవారం ఎస్ఐ సంజీవ్ నిర్మల్ మున్సిపాలిటీలోని మెప్మా ఆఫీసులో తనిఖీలు నిర్వహించారు.రికార్డులను పరిశీలించి రూ. 2 కోట్లకుపైగా అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. దీంతో రికార్డులను స్వాధీనం చేసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని ఎస్ఐ సంజీవ్ తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకునేందుకు సిఫారసు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

# సిరిసిల్ల మానేరు వాగులో చెక్ డ్యాం పునర్నిర్మించాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**-దెబ్బతిన్న కరకట్టను ఈ.ఎన్.సీ శంకర్ తో కలిసి పరిశీలన..**

**వేములవాడ , ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
సిరిసిల్ల మానేరు వాగులో దెబ్బతిన్న చెక్ డ్యాంను పునర్నిర్మించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణ సమీపంలోని మానేరు వాగులో సాయిబాబా ఆలయం సమీపంలో దెబ్బతిన్న చెక్ డ్యాంను కలెక్టర్, ఈఎన్ సీ శంకర్ తో కలిసి బుధవారం పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.మానేరు బ్రిడ్జి నుంచి సాయి బాబా ఆలయం వరకు మూడు కిలోమీటర్ల పొడవు కరకట్ట పునర్నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ.లు అమరేందర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గొడిగార్ పల్లిలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ




**జహీరాబాద్, ఏప్రిల్ 9 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం మోగుడం పల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొగుడం పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ ఆహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మొగుడంపల్లి మండలం గొడిగార్ పల్లి, ఖాంజమల్పూర్ గ్రామాలలో సంవిధాన్ బచావో, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు విఠల్ గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, గొడిగార్ పల్లి పార్టీ అధ్యక్షులు వి ప్రవీణ్ రెడ్డి, నాయకులు గుండారెడ్డి, టి సిద్దయ్య జయరాజ్, బీచప్ప, వైజనాథ్, కృష్ణ రాజు చర్ల లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన అయిత పరంజ్యోతి



**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 9**
చేగుంట పట్టణానికి చెందిన గడ్డమీద స్వరూప, అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, స్వరూప మరణించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు, తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి తో పాటు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం, శ్రీనివాస్, మాజీ పంచాయతీ వార్డు సభ్యులు కట్ట శ్రీనివాస్, గడ్డమీది సత్యనారాయణ, నరేందర్, చిట్టమైన సత్యనారాయణ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు ప్రారంభం



**(మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ ఏప్రిల్ 9 కొడిమ్యాల)**
కొడిమ్యాల మండల కేంద్రంలోని పూడూర్ గ్రామంలో పోషణపక్షం కార్యక్రమాలను ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట వారి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భస్థ శిశువు నుండి పిల్లలు పుట్టిన రెండు సంవత్సరముల వరకు 1000 రోజులు అంటారు.ఈ 1000 రోజులలో పిల్లల అభివృద్ధి పెరుగుదలను గూర్చి 80/. పిల్లలలో జరిగే అభివృద్ధిలను తెలియజేయడం జరిగింది పిల్లలు మరియు గర్భిణీల బరువులు తీయడం జరిగింది పెరుగుదల అనేది పిల్లలలో ఎలా జరుగుతుంది పోషణ స్థితి పిల్లలలో ఎలా ఉంది అనేది తెలియజేయడం జరిగింది అలాగే గర్భిణీల ఇంటికి వెళ్లి గృహ సందర్శన చేసి వారికి తగు సలహాలు సూచనలను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు పద్మ తల్లిదండ్రులు గర్భిణీలు హాజరు కావడం జరిగింది.

# రాజు యువ వికాస పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలి




**-ఎంపీడీవో రాజిరెడ్డి...**

**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 9**
రాజీవ్ యువ వికాస్ పథకాన్ని మండల యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు ఆఫ్ లైన్ దరఖాస్తులు 400 వచ్చాయని ఆన్ లైన్ ద్వారా చేసుకున్నటువంటి దరఖాస్తుల వివరాలు అందించలేదని దరఖాస్తు చేసుకున్న వారు తప్పకుండా ఎంపీడీవో కార్యాలయంలోవారి వివరాలను అందించాలన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం..



**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**-బాల నగర్, చెక్కపల్లి, మల్లారం లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం..**

**వేములవాడ , ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు,వేములవాడ పట్టణ పరిధిలో బాల నగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులకు ఇబ్బంది లేకుండా అదనపు సెంటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు రూ.10,000 పరిహారం చెల్లించామని గుర్తు చేశారు.జిల్లాలో 248 సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా జిల్లా లో ఇప్పటి వరకు 35 సెంటర్లు ప్రారంభించామని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా మేనేజర్ రజిత,జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటీ, ఫ్యాక్స్ ఛైర్మెన్ లు రోండి రాజు, ఏనుగు తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న అపెరల్ పార్క్ లో యూనిట్ ప్రారంభం



**-హాజరుకానున్న నలుగురు మంత్రులు..**
**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**-ఏర్పాట్ల పరిశీలన, అధికారులకు పలు సూచనలు...**

**వేములవాడ , ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా అపెరల్ పార్క్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 11వ తేదీన శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖల మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రారంభమనంతరం సభ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారు బందోబస్తు ఇతర పనులను చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల నాయబ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు వ్యవసాయం మార్కెట్ కమిటీ అధికారుల నిర్లక్ష్యం




**-తార్పలిన్ పరదాలు కోసం కాళ్లు పట్టుకున్న ఇవ్వని అధికారులు..**
**-అధికారుల సమన్వయ లోపంతోనే ఎండిన ధాన్యం తడిచాయి..**

**బూర్గంపాడు, మనవార్త :**
రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు. రైతు కాళ్లు పట్టుకుంటా తార్ఫాలిన్ పరదాలు ఇవ్వండి ప్రభో అన్న అధికారుల మనసు కరగలేదు. ప్యాక్స్ సొసైటీ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ అధికారుల సమన్వయ లోపం కారణంగా పదుల సంఖ్యలో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. ఓ రైతు ఆవేదన, రైతే రాజు వినడానికి వినసొంపైన మాట అయినప్పటికీ రైతు నిజ జీవితంలో రాజు అయిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఎండనక,వాననక, రాత్రనకా, పగలనకా, పాము అనకా, తేలు అనకా అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రాణాలను పణంగా పెట్టి ఓ అయ్య దగ్గర అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికొచ్చేసరికి అకాల వర్షాలు వడగండ్లు రావటంతో రైతులకు అపార నష్టాలు. పంటను కోసిన రైతుకు ధాన్యం ఎండబెట్టే వీలు లేక పచ్చి ధాన్యం అమ్మి సొమ్ము చేసుకుందాం అంటే దళారుల దందా ఎక్కువ, ధాన్యం ఆరదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముదాం అనుకుంటే తేమ శాతం నూక శాతం అంటూ మిల్లర్ల మరో దందా. కనికరించాల్సిన వ్యవసాయ అధికారులె రైతుల పాలిట కాటికాపర్లవుతున్నారు. వ్యవసాయ గిడ్డంగుల్లో తార్పాలిన్ పరదలు ఉన్నప్పటికీ ఒకరి మీద ఒకరు పెట్టుకొని యార్డుకు వచ్చిన వరి ధాన్యాన్ని చేతులారా తడుపుతున్నారు. రైతంటే ఎందుకు ఇంత వివక్ష రైతేడ్చిన రాష్ట్రం,ఎద్దు ఏడ్చిన వ్యవసాయం కలిసి వచ్చిన దాకలాలు లేవు. బూర్గంపాడు మండలంలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ గన్ని బ్యాగ్స్ సరఫరా లేక మిల్లర్ల నుండి అనుమతులు రాక ధాన్యం కేంద్రాలు కొన్ని ఫ్లెక్సీలకె పరిమితమైనట్లు సమాచారం . సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించక రైతులపై చులకన భావంతో వ్యవహరించడం విడ్డూరం కోతకు వచ్చిన పంట నేలకు వరిగిపోయి కొందరు రైతులు నష్టపోతుంటే. కోసిన పంట ఒన్నుకాక మరికొందరు రైతులు నష్టపోతున్నారు రైతుల ఆవేదన ఎవరికి పట్టదా, రైతుకు చావు కేకలు తప్పవా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, చాప కింద నీరుల వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పేదవారికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందజేస్తుంది కేంద్ర ప్రభుత్వమే



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 9**
రేషన్ షాపుల ద్వారా పేదవారికి సన్న బియ్యం అందజేస్తుంది కేంద్ర ప్రభుత్వమేనని, చిన్న శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షులు పోగుల రాజు అన్నారు ఈ సందర్భంగా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు పోగుల రాజు మాట్లాడుతూ రేషన్ షాపులలో వినియోగదారులకు ఇస్తున్న సన్న బియ్యం నరేంద్ర మోడీ ప్రభుత్వం అందజేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ చెందిన నాయకులు ఎమ్మెల్యేలు అందరూ దుష్ప్రచారాలు చేసుకుంటూ వారి వారి ఫ్లెక్సీలను రేషన్ షాప్ ల దగ్గర ఏర్పాటు చేసుకొని వారు ఇవ్వని సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు, రేషన్ షాపులలో వినియోగదారులకు ఇస్తున్న స్లిప్పులు తీసుకొని చూస్తే పేదలకు సన్న బియ్యం ఎవరు అందజేస్తున్న విషయం తెలుస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోగుల రాజు, రంజిత్ రెడ్డి, కృష్ణ, మంజుల, మధు, సతీష్, రాంప్రసాద్, నర్సింలు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలో మార్పులు చేసిన యాజమాన్యం



**-కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటియుసినాయకులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9 (మనవార్త ప్రతినిధి)**

సింగరేణిలో సివిక్, సివిల్ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- విజ్ఞప్తి మేరకు బుదవారం నుండి మార్పులు చేశారని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని అందుకు ఏఐటీయూసీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్లు తెలిపారు.బుదవారం నాడు కార్పొరేట్ లోని వాటర్ సప్లై బర్మా క్యాంపు, హాస్పటల్ ఏరియా, బంగ్లోస్ పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులు మాట్లాడుతూ వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో పనివేళలో మార్పులు చేయడం కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపశ మనం కలుగుతుందని తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు.సింగరేణి ఫారెస్ట్ విభాగంలో పనిచేస్తున్న నర్సరీ,గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పనివేళలో మార్పులను తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు విజయకృష్ణ, వినోద్ ,వెంకటస్వామి, రమణ,బాలాజీ,లక్ష్మి, అప్పారావు,భాస్కర్, విక్రం, గణేష్,రంజిత్, కృష్ణమూర్తి, రాజు,చుక్కయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.


## విలసాగర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్ష పక్వాడ దినోత్సవాలు కార్యక్రమం



**వేములవాడ ఏప్రిల్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

బోయినీపల్లి మండలం విలసాగర్ నాలుగవ అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు పోషణ పక్ష దినోత్సవాలు కార్యక్రమం విలాసాగర్ 4వ అంగన్వాడి సెంటర్లో 8వ తారీఖు నుండి 22 తారీకు వరకు జరిగే పోషణ పక్వాడి కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్లో పిల్లల బరువులు అలాగే గర్భిణీ స్త్రీల బరువులు కూడా తీయడం జరిగింది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య లక్ష్మి భోజనం గురించి వారికి రక్తహీనత రాకుండా చూసుకోవాలని వారి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ వజ్రమ్మ నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో 0-6 సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజుల వరకు అంగన్వాడి సెంటర్ లో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని మరియు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అంగన్వాడి సెంటర్ ద్వారా పోషణ ఆహారం ఇస్తామని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుందని పోషణ మాసంలో భాగంగా ప్రతి ఒక్కరు శ్రద్ధగా పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడి టీచర్ వజ్రమ్మ ఆయ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన..



**-స్వర్ణగిరిలో శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**

**-స్వర్ణగిరీశున్ని చూసి ఆనంద పరవశులైె భక్తులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## జ్యోతిబాపూలే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలి



**-బీసీల తెగింపు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే ఎంత మాత్రం సహించేది లేదు...**

**-అసెంబ్లీ ఆవరణలో జ్యోతి బాపూలే విగ్రహా ఏర్పాటుకు ఈనెల 11 లోపు సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి...**

**-బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరవి కృష్ణస్వామిల స్ఫూర్తితో ఉద్యమిద్దాం..**

**గజ్వేల్ ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమై హక్కులు సాధించుకుదామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామిల స్ఫూర్తితో ఉద్యమించి కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు పార్లమెంటులో 42 శాతం బిల్లు ఆమోదించే వరకు తెలంగాణ తెగింపును ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 11వ తేదీలోపు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జ్యోతిబాపూలే విగ్రహా ప్రతిష్ట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో ఉద్యమించి హక్కుల సాధనలో చారిత్రాత్మక నిర్ణయాలను సొంతం చేసుకుందామని చెప్పారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం కెసిఆర్ ఎన్నో కలలు కనగా, వాటిని నిజం చేసుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. 2017లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన కెసిఆర్ చిత్తశుద్ధిని మర్చిపోవద్దని హితవు పలికారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువత కడుపులు ఎండి సమైక్యవాదుల కుట్రలకు మండి తెలంగాణ ఉద్యమాలకు ఊపిరి పోసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయ%శీ%, అణచివేత నిత్య కృత్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంత మాత్రం సహించమని, పాలకులు బీసీలను మభ్యపెట్టడం కాకుండా ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలోని ఉద్యమాలకు ఊపిరి పోసి హక్కులు సాధించుకుంటామని వివరించారు.

## విభజన వాదంతో దేశ ఐక్యత, సమగ్రతలను దెబ్బతీస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ



**-డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలతో ర్యాలీ..**

**-రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, పూజ్య బాపూజీలను అవమానించిన బిజెపి..**

**గజ్వేల్ ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

దేశంలో విభజన వాదాన్ని పెంచి పోషిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ లో సంవిధాన్ పాదయాత్ర చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న ఆర్ఎస్ఎస్ వారసులకు బుద్ధి చెప్పాలని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దేశానికి స్వాతంత్రం తెచ్చిన పూజ్య మహాత్మా గాంధీని కూడా వారు విడిచిపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశంలో ఐక్యత, జాతీయ సమగ్రతను దెబ్బతీస్తున్న బిజెపి కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాల పేరిట విడదీస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే తామే భగవంతుని వారసులుగా చెప్పుకోవడం సిగ్గుచేటు కాగా, ప్రతి మతానికి ఓ నమ్మకం అంటూ ఉంటుందని, వాటిని దెబ్బతీసే కుట్రలను ప్రజలే బహిర్గతం చేస్తారని చెప్పారు. సర్వ మతాలకు పుట్టినిల్లుగా దేశం విలసిల్లుతోందని, స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని బిజెపి అప్పటి నేతలు, జ్ఞాపకాలను గుర్తు చేస్తూ రెచ్చగొడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా ఇక్కడి కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన నిధులు సాధించాలని వివరించారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూజ్య మహాత్మా గాంధీ చిత్రపటాలను ర్యాలీలో ప్రదర్శించి అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ నేత సమీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నర్సింహ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, అంజి యాదవ్, గాడిపల్లి శ్రీనివాస్, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, నేత నాగరాజు, చెప్యాల శేఖర్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం గొప్ప వరం



**కల్వకుర్తి. ఏప్రిల్ 9 మన వార్తా ప్రతినిధి**

**-17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్...**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం గొప్ప వరం లాంటిదని మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అర్హులైన లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రజతోత్సవాలను విజయవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్




**( మన వార్త ప్రతినిధి ఏప్రిల్ 9 శ్రీనివాస్ కొడిమ్యాల )**

ఏప్రిల్ 27 న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని హలో చొప్పదండి-ఛలో వరంగల్ అని చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి వాల్ రైటింగ్ ప్రారంభించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్లీ తెలంగాణ బాగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, నాయకులు బండి రాజేందర్ గౌడ్, కాగిత రాజు, దుబ్బాక చందు, పోలు రాజేందర్, ఆకునూరి మల్లయ్య,సాయి.. తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చాతకొండ ఆరో బెటాలియన్ కు రూ.20లక్షలుమంజూరు.ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తగా ఏర్పడిన తమ బెటాలియన్ కు ప్రత్యేక నిధులు లేకపోవడం చేత అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**



**హనుమకొండ ఏప్రిల్ 09(మనవార్త ప్రతినిధి ):** పరకాల నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల నియోజకవర్గం పరిధిలో నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో భూసేకరణ ప్రక్రియ, రైతుల భూములకు పరిహారం చెల్లింపు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం అదనంగా కావాల్సిన 12.38 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ, గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే భీమదేవరపల్లి, వేలేరు మండలాలకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు కావలసిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి జంక్షన్ నుండి ముల్కనూర్ వైపు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల పురోగతి గురించి జాతీయ రహదారుల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వీటన్నింటిపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరకాల డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో జల దానం కార్యక్రమం ఏర్పాటు




**హసన్ పర్తి ఏప్రిల్ 09(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల దానం దాత రేణు కుంట్ల దీపిక తన భర్త కీర్తిశేషులు రేణు కుంట్ల నవీన్ జ్ఞాపకార్థంగా దాతగా జలదాన కార్యక్రమం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస మండల కోఆర్డినేటర్ అలువాల శోభ హాజరై ఆమె మాట్లాడుతూ ప్రతి ఎండాకాలంలో గ్రామస్తులకు, ప్రయాణికులకు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామంలోని దాతల సహకారంతో చలివేంద్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది మరి అదే విధంగా ఇంత మంచి కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన రేణు కుంట్ల దీపికను అభినందించారు ప్రతి మనిషి ఏదో రూపంగా గ్రామ ప్రజలకు దాత గుణాన్ని చాటుకోవాలని మానవసేవే మాధవసేవ కనుక ప్రతి ఒక్కరూ దాదా గుణాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ పుల్ల పద్మ, మహేశ్వరి, బాలవికాస మహిళలు రేణు కుంట్ల కోమల, ఐలమ్మ, నదునూరి మమత, సరోజన, ఆటో యూనియన్ సభ్యులు తాళ్ల పెల్లి రాజు, పరశురాములు, సాంబయ్య, బుర్ర బిక్షపతి, రేణు కుంట్ల రమేష్, మోహన్, బాలవికాసం మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్ ను అందజేసిన సిపి



**హనుమకొండ ఏప్రిల్ 09(మనవార్త ప్రతినిధి ):** వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందిన గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన మరణించిన హెడ్ కానిస్టేబుల్ సదానందం కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరు 7లక్షల89వేల920 రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఝా చేతుల మీదుగా చెక్కును మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి అందజేశారు. ప్రస్తుత మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలిసిపిఐ నియోజకవర్గ

# ఇంచార్జి పులిజాల పరశురాములు




**కల్వకుర్తి. ఏప్రిల్ 9 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం ఉదయం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశు రాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కు రెండు రూపాయలు, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచి పేద ప్రజలనునిండాముంచుతుందని అన్నారు. ఇప్పటికైనా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు.నేరటి రాజు. రామస్వామి. దుబ్బ ప్రశాంత్. పోలె రాజు. గంజి శివుడు. భూపాల్. మైబు.తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**–డా. అప్పయ్య....**



**హనుమకొండ ఏప్రిల్ 09(మనవార్త ప్రతినిధి):** వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరపున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టి తగిన చికిత్సకు సంబంధించిన విషయాలను కూడా వారికి అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి,ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతోపాటు షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు.వడదెబ్బ కు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం,నాలుక ఎండిపోవటం,దాహం వేయడం,మగతా లేదా నిద్ర లాంటి స్థితి, వాంతులు, పూర్తి అపస్మారక స్థితిలో ఉండడంలాంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని,చల్లని నీటిలో ముంచిన క్లాత్ లతో తూడవాలని సూచించారు. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు.వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో 3లక్షలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిన్నస్తుట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో పనిచేసే కార్మికులకు వేసవి దృష్ట్యా పనివేళల్లో మార్పు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎక్కువగా ఎండలో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ జి. వి. భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన

# సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్

**వేములవాడ ఏప్రిల్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**



బుధవారం రోజున పదవ తరగతి బ్యాచ్ 2009–10 మా మిత్రుడు గజ్జెల శ్రీనివాస్ వివాహానికి విలాసాగర్ సిరి పంక్షన్ హాల్ లో పదవ తరగతి బ్యాచ్ బతరుపున వివాహానికి హాజరు కావడం జరిగింది ఈ వివాహానికి హాజరు అయినా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ తన మిత్రులు పుదరి హరీష్, కొండి సాయి కృష్ణ, నాగం రాజు, మిట్టపల్లి రమేష్, వేములవాడ జగదీష్, దూస వెంకటేష్, చిందం రాకేష్, కొండవేణి శ్రీకాంత్,గుండ అనిల్, కుంబోజి ఆంజనేయులు,వేముల మహేష్, తదితరులు పాల్గొన్నారు..

# రెడ్డిపల్లి లో సీసీ రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసిన దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు

**చేగుంట (మన వార్త ప్రతినిధి నరేందర్)మార్చి 09**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అన్ని గ్రామాల్లోని వీధి వీధుల్లో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి కాలనీలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రు,15 లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలలోనే ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు పాస్, రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో చేగుంట మండలాన్ని అన్ని విధాల దశలవారీగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపడానికి సన్న బియ్యం పథకం అమలు చేసిందని దాంతో పేద ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్, సొసైటీ చైర్మన్ మేకల పరమేష్ ,నాయకులు అస్సాం, భాస్కర్, జగన్, పరంజ్యోతి, శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, నదీమ్, నర్సింలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలి

**–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏవోలు ఏఈఓలతో సమీక్ష....**



**వేములవాడ , ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆదేశించారు. ధాన్యం సేకరణ,, తేమశాతం గుర్తింపు, టోకెన్ల పంపిణీ, క్రాప్ బుకింగ్, మట్టి నమూనాల సేకరణ, విత్తనాల సేకరణ రైతు బీమా పిఎం కిసాన్ తదితర అంశాలపై జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో జిల్లా సమీకృత కార్యాలయం సమయంలో జిల్లా వ్యవసాయ అధికారి బుధవారం సమీక్ష సమావేశం, శిక్షణ అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు, పంట కోతలు పూర్తి అయిన రైతులకు టోకెన్లు అందజేయాలని, దానికి అనుగుణంగా ధాన్యాన్ని తేమ శాతం గుర్తించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని వ్యవసాయ అధికారులు రైతులకు తమతమ పరిధిలోని రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, రైతులకు సాగులో వస్తున్న ఆధునిక పద్ధతులు, మెలకువలు ఉత్పత్తి పెంచే సలహాలు సూచనలు అందించాలని సూచించారు. మట్టి నమూనాల సేకరణ, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై తమ పరిధిలోని గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. రూ. 2500 విలువైన ఎరువుల బస్తాలు ప్రభుత్వం సబ్సిడీపై 266 రూపాయలకు అందజేస్తుందని తెలిపారు.రైతులు కూడా ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా వినియోగిస్తే సరిపోతుందని తెలిపారు. ఎక్కువ మోతాదులో ఎరువులు వేస్తే పంట, అలాగే నేలకు కూడా ఇబ్బందులు వస్తాయని రాను రాను నేల నిసారమవుతుందని వివరించారు. అధికారుల సూచనల మేరకు ఎరువులు పురుగు మందులు వాడాలని స్పష్టం చేశారు. రైతులు తమకు ఉన్న నీటి వనరుల అంచనా తో పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఒకే పంటలు ఎప్పుడూ వేయకుండా మార్పిడి చేయాలని పేర్కొన్నారు. స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే లో వడగళ్ల, అకాలవర్షాలతో రైతులు నష్టపోతున్నారని దీనిని నివారించేందుకు రైతులు 10 నుంచి 15 రోజుల ముందే రబీ(యాసంగి) సాగు పనులు మొదలుపెట్టాలని తెలిపారు, జిల్లాలో రబీ(యాసంగి)లో మొత్తం ఒక లక్ష 81 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని వెల్లడించారు. దీనిలో 99% వారే సాగు చేశారని తెలిపారు. 2000 ఎకరాల్లో మొక్కజొన్న, మూడు వేల ఎకరాలు మిర్చి కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, జిల్లాలోని ఏవోలు, ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**గంభీరావుపేట ఏప్రిల్ 9 మన వార్త ప్రతినిధి**
కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఈరోజు ఇందిరా స్వశక్తి గ్రూపు మహిళ సొసైటీల ద్వారా ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను గంభీరావుపేట మండల కేంద్రంలో లింగాపూర్ గజ సింగవరం గోరంటాల ముస్తఫా నగర్ ముచ్చర్ల గంభీరావుపేట గ్రామాలలో ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ , వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కాంట ప్రారంభించడం జరిగినది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి ఏపియం సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి,ఏఎంసి డైరెక్టర్ భూక్య విఠల్, మరియు పార్టీ సోషల్ మీడియా శంకర్, ఐకెపి సెంటర్ల మహిళ అధ్యక్షులు కమిటీ మెంబర్లు మరియు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూరి గుడిసెకు కూడా చేరిన సన్నబియ్యం కొమ్ము విజయకుమార్



**గజ్వేల్ ఏప్రిల్ 09 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
పూరి గుడిసెలో జీవించే ప్రతి పేదవారికి కూడా సన్నబియ్యం చేరాయి అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో తలారి రాములు ఇంట్లో విజయ్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం మరియు గ్రామ ఉపసర్పంచ్ నర్సింగారావులు కల్సి సన్న బియ్యం తో భోజనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలనే ద్రుడ సంకల్పం తో సన్న బియ్యం కార్యక్రమం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలందరికీ వరంలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల లక్ష్మణ్, చెంద్రం, గౌడలక్ష్మి,దండుగుల రాజు,నక్క రమేష్,నర్సింలు,మహిపాల్ర్,తిమ్మారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, వార్డ్ మెంబర్ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు నందకుమార్, జిల్లాకార్యదర్శి కొమ్ము భాను చందు, యువజన కాంగ్రెస్ మార్కుక్ మండల ఉపాధ్యక్షులు ప్రభు, సీనియర్ నాయకులు మహబూబ్, జప్తి నాచారం ఇందిరమ్మ కమిటీ మెంబర్ కిషన్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున ప్రారంభించారు.సిసి రోడ్డు నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రూ.5 లక్షలు కేటాయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ వొల్లాల వెంకటేశం,వనపర్తి రాములు,సత్యనారాయణ,ఆక్కెం కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం సముద్రలింగాపూర్ పి హెచ్ సిలింగన్నపేట లో క్షయ వ్యాధి అవగాహన పై ఏసీఫ్ క్యాంప్




**గంభీరావుపేట ఏప్రిల్ 9 మనవార్త ప్రతినిధి**
మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన ఏ సి ఎఫ్ క్యాంప్ ను సముద్రలింగాపూర్ ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు.టీబీ సూపర్వైజర్ ఎస్ టి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, ఈ క్యాంపు లో 50 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 20 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినా వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. వేణుగోపాల్ రెడ్డి మరియు సిహెచ్ఓ రమేష్ , టి.బి సూపర్వైజర్ మహిపాల్, నోడల్ సూపర్వైజర్ అమరావతి, ఏన్ఎంలు రాణి, ఎమ్మెల్ హెచ్పిఅనూష, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు





**ఇల్లంతకుంట ఏప్రిల్ 09 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద కవ్వంపల్లి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలివేంద్రాలు బాటసారిలా దాహార్తిని తీరుస్తాయని అన్నారు.మానవసేవయే మాధవ సేవ అని భావించి కే.పి.ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు.రోజు రోజుకు ఎండలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు.బస్టాండ్ సమీపంలో ఉన్న చలివేంద్రం వల్ల ప్రయాణికులు,బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం చేపట్టడం మహోన్నతమైన విషయమని కొనియాడారు.చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్,నాయకులు మామిడి రాజు,చిట్టి ప్రదీప్,కూనబోయిన బాలరాజు,గౌడుగు నరసయ్య, ఒగ్గు రమేష్,పొడాల నర్సయ్య,రేగుల కార్తీక్,మామిడి రాజేల్లం,జక్కుల రాజు,ఒగ్గు మధు,శివరం, నిఖిల్,అనిల్,రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**ఏప్రిల్ 9 మన వార్తా ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన దర్వుల ఈరమ్మలి బుధవారం ఉదయం 5గంటలకు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000(మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ నరేష్ రాజ్,దర్వుల శంకర్,ఈశ్వర్ గౌడ్,దర్వుల రజనీకాంత్,దర్వుల రాజు,దర్వుల యాదయ్య,మార్న మల్లయ్య,దర్వుల నవీన్,దర్వుల సంతోష్,దర్వుల రమేష్,దర్వుల దయాకర్, దర్వుల వంశీ,దర్వుల సురేష్.గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీ.ఏం.ఏ షాహిద్ మసూద్ ఆధ్వర్యంలో ఫిట్టర్ సంపత్ రావు పై విచారణ



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (మనవార్త)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఫిట్టర్ సంపత్ రావు పై విచారణ చేయాలని పబ్బు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు పై బుధవారం ఆర్ డి ఎం.ఏ. షాహిద్ మసూద్ విచరణ చేపట్టి సంపత్ రావు, ఫిర్యాదు దారు పబ్బు శ్రీనివాస్ లను పూర్తిగా విచారణ నిర్వహించారు. ఫిట్టర్ విధులకు కావలసిన ఎటువంటి పత్రాలు లేకండా విధులు నిర్వహిస్తున్నారని, ఇచ్చిన ఫిర్యాదు అధారంగా విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంపత్ రావు యొక్క ఐటిఐ సర్టిఫికేట్ పరిశీలన చేసి ఈ సందర్భంగా ఆర్డీ.ఏం.ఏ మసూద్ మాట్లాడుతూ పూర్తి నివేదకను సి.డి.ఏం.ఏ. అధికారికి హైదరాబాద్ అందజేయనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్, మేనేజర్ జి రాజిరెడ్డి,గుర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ




**హుజురాబాద్,ఏప్రిల్ 9 (మనవార్త)**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్.జి ని బుధవారం హుజరాబాద్ లోని ఏసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లందకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ఏసిపి శ్రీనివాస్ జీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.